# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.03.10.2025.**

## ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు.

ది.**04.10.2025** తేదీన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమ ప్రారంబోత్సవ నేపధ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లా అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ పరిదిలోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతులు మీదుగా అర్హులైన ఆటో డ్రైవర్లకు రూ.15000/- రూపాయలను అంధించనున్నారు. నేపథ్యంలో ఈ రోజు ది.**03.10.2025** న ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు, ఇతర శాఖల అధికారులతో కలిసి అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ పరిదిలోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియం మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాటు చేస్తున్న బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

అనంతరం భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు మరియు ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి కూలంకషంగా చర్చించి అధికారులకు పలు సలహాలను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... రేపు అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ పరిదిలోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి గారి చేతులు మీదుగా ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సదరు కార్యక్రమానికి మంత్రులు, వి.ఐ.పి.లు, ఇతర అధికారులు పాల్గొంటారు. మాకినేని బసవ పున్నయ్య స్టేడియం పరిసర ప్రాంతాలలో మరియు

వి.వి.ఐ.పి. ప్రయాణించు మార్గాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, శ్రీ కె.తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, ఇంటిలిజెన్స్ ఎస్.పి. శ్రీ ఆఫీజ్ ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి. శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ఏ.డి.సి.పి. శ్రీ కె.కోటేశ్వర రావు గారు, ఇతర ఏ.సి.పి.లు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *